RNI NO.TEL TEL/2010/33275

ఎడిటర్- కలకొండ రామకృష్ణ

# ప్రజా కలం

తెలుగు దినపత్రిక

Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com, www.magzter.com


ప్రజాకలం పాఠకులకు,
ప్రకటనదారులకు, అధికారులకు
రాజకీయనాయకులకు, కార్యకర్తలకు
సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు
**సంక్రాంతి శుభాకాంక్షలు**
- ప్రజాకలం టీం

గమనిక
సంక్రాంతి సందర్భంగా
నేడు మా కార్యాలయానికి సెలవు.
కావున బుధవారం సంచిక వెలువడదు.
- ఎడిటర్


మంగళవారం | 14-01- 2025 | సంపుటి: 15 , సంచిక: 286, నిజామాబాద్ | పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada




## త్రివేణి సంగమం
# భక్తజన సంద్రం

**-ఏర్పాట్లపై విదేశీ భక్తుల కితాబు**
**-రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.2లక్షల కోట్ల ఆదాయం!**

ప్రయాగ్‌రాజ్, జనవరి 13: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక పండగ ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం ప్రారంభమైంది. గంగా, యమున, సరస్వతి సంగమించే పవిత్ర త్రివేణి సంగమంలో ఉదయం 5.15గంటలకు తొలుత పీఠాధిపతులు, నాగ సాధువుల షాహీ(రాజ) స్నాన వేడుకతో మ హా కుంభమేళాకు అంకురార్పణ జరిగింది. పుష్య పౌర్ణమి సందర్భంగా సోమవారం ఘనంగా ప్రారంభమైన మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తారు. దీంతో తీర్థరాజ్‌గా పేరొందిన ప్రయాగ్ రా జ్ జన సంద్రాన్ని తలపిస్తోంది.

పుష్య పౌర్ణమికి ఉన్న విశిష్ఠత దృష్ట్యా తొలి రోజు భక్తులు పెద్ద ఎత్తన పెద్ద అమృత స్నానాలు ఆచరించారు. మొ దటి రోజు సుమారు 1.65కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. భక్తుల పూజాది కార్యక్రమాలతో తీర్థరాజ్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.


తరువాయి 2వ పేజీలో...


## పెట్టుబడులకు గమ్యస్థానం
# తెలంగాణ

**- దావోస్‌లో మరిన్ని కంపెనీలను ఆకర్షించాలి**
**-పరిశ్రమల శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి..**



హైదరాబాద్, జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి): పెట్టుబడులంటేనే తెలంగాణ అనేలా ఉండాలి. అందుకు తగ్గట్లుగా మన ప్రణాళికలను రూపొందించాలి. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఇప్పటికే దేశంలో అందరి దృష్టిని తెలంగాణ ఆకర్షిస్తోంది. విదేశీ కంపెనీలు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉంది. దావోస్ పర్యటన సందర్భంగా.. ప్రపంచ ఆర్థిక సదస్సు(డబ్ల్యూఈఎఫ్)లో మరిన్ని కంపెనీలను ఆకర్షించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నెల 20 నుంచి దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్‌కు ఆయన వెళ్లనున్నారు. అంతకంటే ముందు సింగపూర్‌లో పర్యటిస్తారు. ఈ నేపథ్యంలో.. గత ఏడాది దావోస్‌లో జరిగిన డబ్ల్యూఈఎఫ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలు, వాటి పురోగతిపై సోమవారం తన నివాసంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ఏడాది దావోస్ ఒప్పందాల మేరకు ప్రాజెక్టులు ఏయే దశల్లో ఉన్నాయి? ఎన్ని ప్రారంభమయ్యాయి? అనే వివరాలను సీఎం రేవంత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తోందన్నారు. "ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలో జరిగిన అభివృద్ధి పనులు తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయి. తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది దావోస్ డబ్ల్యూఈఎఫ్‌లో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికారులు సీఎంకు ఆయా ప్రాజెక్టుల పురోగతిపై వివరణ ఇచ్చారు. 14 ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయని తెలిపారు. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరా యని, వీటిలో 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఏడు ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబుతో ఆయా కంపెనీల వారీగా పురోగతిని సీఎం చర్చించారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన సభాపతి



యాదాద్రి భువనగిరి జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్. గోదా కళ్యాణోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించిన స్పీకర్ ప్రసాద్ కుమార్. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ కార్యనిర్వాహక అధికారి, అధికారులు మరియు అర్చకులు.



# పరేడ్ గ్రౌండ్ లో సంక్రాంతి సందడి

## -ఒకవైపు పతంగులు,
## -మరోవైపు పిండి వంటలు



కంటోన్మెంట్ జనవరి 13 ప్రజాకలం ప్రతినిధి

సంక్రాంతి సంబరాలకు పరేడ్ గ్రౌండ్ వేదికైంది. పర్వదినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో పతంగులు ఎగరవేడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది వేడుకల్లో భాగంగా మూడు రోజుల పాటు కైట్స్ ను ఎగరవేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ వేడుల్లో ప్రపంచ వ్యాప్తంగా 16 దేశాల నుంచి 47 మంది కైట్ ప్లేయర్లు, భారత దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాల నుంచి కైట్ క్లబ్ సభ్యులు పాల్గొని, వారి పతంగులను ఎగరవేస్తు సందడి చేశారు. సంక్రాంతి అంటే ఇంటి ముందుకు ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాలు, రంగవల్లులు, బసవన్నల సందడి ఇవి ఇంటి ముందుకు సందడి చేస్తాయి. కానీ కైట్స్ ప్రత్యేకం. పాతనగరంలో పంతంగులు తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా సరఫరాలు చేయడం ఏళ్లుగా వస్తుంది. పేపర్, లేదా కవర్లతో పతంగులు తయారు చేసిన వాటిన ఇంటి మేడగడి నుండి ఎగరవేయడం శరమాములే, కానీ పరేడ్ గ్రౌండ్లో కొలువుతీరిన పతంగులను చూసేందుకు రెండు కళ్లు చాలవని చెప్పక తప్పదు. పెద్దపెద్ద కైట్స్ ను ఎగరవేస్తున్న వారు ప్రేక్షకులను ఆనందాన్ని పంచారు.

పండగ వేల ఆకట్టుకున్న పిండివంటలు

సంక్రాంతి అంటే పిండివంటలు. ప్రత్యేక ఆకర్శనగా నిలిచే స్వీట్లు. పరేడ్ గ్రౌండ్ లో ఒకవైపు కైట్స్, మరోవైపు స్వీట్స్ ఔత్సాహిలను ఆకట్టుకున్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్వీట్లు, తెలంగాణ పిండి వంటలు ఇక్కడ నోరూరిస్తున్నాయి. కేరళ, మహారాష్ట్ర, పంజాబ్, గుజరాత్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు ఇంట్లోనే తయారు చేసిన రకరకాల స్వీట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. వందలాడి ఫుడ్ కోట్లు ఏర్పాటు చేయగా ఆహారంను స్వయంగా తయారు చేసి ప్రదర్శించి, అమ్మకాలు చేపట్టారు. మూడురోజుల పాటు జరిగే ఈ వేడుకలకు సుమారు 15 లక్షల మందికి పైగా సందర్శకులు వస్తారని టూరిజం శాఖ అధికారులు అంచన. గతేడాది కంటే ఈసారి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినవిధంగా ఏర్పాట్లు చేశారు.

ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేశారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే 99481 39909 నంబరులో సంప్రదించాలని కోరారు.

జ్రాగత్తలు తప్పనిసరి..

గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రతల్లు తప్పనిసరి అని సూచించారు.

మాంజాకు బదులుగా సాధారణ దారాలను ఉపయోగించాలని సూచించారు. రోడ్ల పక్కన, రైల్వే ట్రాకులు, విద్యుత్ పోల్స్ సమీపంలో ఎగరవేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. భవనాలపై గాలిపటాలను ఎగురవేసేప్పుడు చిన్నపిల్లలకు పెద్దలు పక్కనే ఉండాలని సూచించారు.













## యశోబుద్ధ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 13:**

జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివార్లోగల ప్రఖ్యాత మోక్షనంద బుద్ధ విహార్లో సోమవారం పుష్య పూర్ణిమ పురస్కరించుకొని యశోబుద్ధ ఫౌండేషన్ బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (తెలంగాణ) వారి నూతన "సంవత్సర -2025" క్యాలెండర్



ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా బుద్ధిష్ట్ ఉపాసకులు మాట్లాడుతూ భారత దేశ ప్రజలు తథాగత బుద్ధుడు పూలే అంబేద్కర్ల ఆలోచన విధానంలో తమ జీవన శైలిని కొనసాగించాలని ఫౌండేషన్ సంకల్పమని అన్నారు. ఈ "కాలమానం- 2025" లో గౌతముడి సంక్షిప్త చరిత్ర, బౌద్ధ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, తేదీలు, పౌర్ణమిల వివరాలు ప్రత్యేకంగా ముద్రించబడ్డాయి. దేశ బహుజన మహనీయుల జయంతి వర్ధంతిల విశిష్టతలు కూడా పొందు పర్చబడ్డాయి. అయితే ఈ క్యాలండర్ ప్రతి కుటుంబానికి అత్యవసరంగా మారిందని, కావున ఇవి అందరికి అందేటట్లు తాము కృషి చేస్తున్నామని వారన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మోక్షనంద బుద్ధ విహార ప్రఖ్యాత బౌద్ధ పండితులు బంతే ధమ్మరక్షిత గారి శుభ హాస్తములచే విడుదల అయింది. ఇందులో యశోబుద్ధ ఫౌండేషన్ ఫౌండర్స్ పబ్బ శంకర్, మామిడి రవీందర్, బి.రత్నయ్య, భాస్కర్, రాజేందర్, గోవర్ధన్, అంబేద్కర్ యువజన సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షులు అంగులి మాలజీ, జర్నలిస్టు మామిడి రాజు, సామ్రాట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన రోగులకు ఉచిత బ్లడ్ డొనేషన్

**అబ్దుల్లాపూర్ మెట్ /జనవరి13(ప్రజాకలం):**

భారత కమ్యూనిస్టు పార్టీ హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా.. హయత్ నగర్ మండల కేంద్రంలో మండల కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి అధ్యక్షతన బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవింద్రాచారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమాజ సేవ అనగారిన రోగులకు ఉచితంగా బ్లడ్ డొనేషన్ చేయడం అనేది మంచి విషయమని, భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేస్తూ బ్లడ్ డొనేషన్ కార్యక్రమం ఏర్పాటు చేసి రక్తహీనత ఉన్నటువంటి పేషెంట్లకు అందించే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పోలోజు లక్ష్మణాచారి,మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్,అరుణ్ కుమార్ గౌడ్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశి వర్దన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు రమావత్ సక్రు,నాగరాజు, నాగేష్ గౌడ్,శ్రీధర్ రెడ్డి, చెంది వెంకట్,వీరన్న, సురేందర్,బాలు,బీచుపల్లి, లచ్చు,కృష్ణ,కొమ్ము సురేందర్,వేణు,చంటి, లింగస్వామి,శీను,ప్రసాద్ , నందు తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.




## యువత క్రీడలపై దృష్టి సారించాలి

### ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు

**ఇబ్రహీంపట్నం,జనవరి 13, (ప్రజాకలం):**

యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సంధర్భంగా ప్రీమియర్ లీగ్ స్పాన్సర్గా బీజేపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ నిలిచారు. (120 మందికి టీ షర్ట్స్, బాల్, బ్యాట్, గ్రౌండ్ క్లీనింగ్, మేమేంటోలు, ప్రథమ, ద్వితీయ, తృతీయ) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, యాచారం సీఐ నరసింహరావు హాజరై క్రీడా నిర్వాహకులను, క్రీడాకారులను అభినందించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఫిట్నెస్సు పెంపొందిస్తుందన్నారు. యువత ఆన్లైన్ గేమ్స్, చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా క్రీడలపై దృష్టిసారించాలని సూచించారు. మండల సీనియర్ జర్నలిస్ట్ శ్రీశైలంతో కలిసి క్రీడాకారులకు టీ షర్టులు అందజేసి టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏసిపి, సిఐలను శాలువాలతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామ యువత, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జోర కొండపై గోవా దేవి ఘనంగా కళ్యాణం మహోత్సవం

**భీంగల్,( ప్రజా కలం ప్రతినిధి)జూన్ 13:**

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పరిధిలో బెజ్జోర గ్రామంలో కొండ పైన వెంకటేశ్వర దేవాలయంలో సోమవారం శ్రీ గోదారంగనాద స్వామి గోదాదేవీ కళ్యాణము ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో అత్యధిక భక్తులు హాజరయ్యారు. కళ్యాణ అనంతరం శ్రీ రంగనాథ గోదాదేవి అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు మరియు దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన సత్రం భక్తులు స్వీకరించారు. ఈ యొక్క కార్యక్రమం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది భక్తులు చిన్న పెద్ద తేడా లేకుంటే కొండపైకి నడుచుకుంటూ వెళ్లి దేవుని దర్శించుకున్నారు వెంకటేశ్వర స్వామి మొక్కిన వారికి



కొంగుబంగారంగా కోరికలు నెరవేరుస్తారని భక్తుల నమ్మకం ప్రతి సంవత్సరం మా ఊరిలో జరుగుతుందని చాలా బాగా జరుగుతుందని భక్తులు తెలిపారు. కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# త్రివేణి సంగమం భక్తజన సంద్రం

మొదటి పేజీ తరువాయి...

మహాకుంభ మేళా సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఎక్స్ వే దికగా శు భాకాంక్షలు తెలిపారు. 'భారతీయ విలువలు, సంస్కృతిని గౌరవించే కోట్లాది మం దికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు. ప్రయాగ్రాజ్లోమహా కుంభమేళా ప్రారంభమైంది.

విశ్వాసం, భక్తి, సంప్రదాయాల సంగమంతో ఎం తో మం దిని ఒకచోట చేర్చింది. మన దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుంది. పవిత్ర స్నా నాలు ఆచరించి, భగవంతుడి ఆశీస్సు లు తీసుకునేందుకు లెక్కలేనంతమంది రావడం ఎంతో సంతోషంగా ఉంది' అంటూ ప్రధాని ట్వీట్ చేశా రు.

యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సైతం సోష ల్ మీడియా వేదికగా భక్తులకు శుభాకాంక్షలు చెప్పారు. 'గంగమ్మ మీ అందరి ఆకాం క్షలను నెరవేరుస్తుంది. మహా కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమంలో తొలి రోజు స్నానాలు ఆచరించిన భక్తులకు శుభాకాంక్షలు' అని ట్వీట్లో సీ ఎం పేర్కొన్నారు. అంతేకాకుండా మహాకుంభమేళాను ఆయన సనాతన ధర్మం ఆత్మగా అభివర్ణించారు.

హృదయం వెచ్చదనంతో నిండిపోయింది

ఎముకలు కొరికే చలిని కూడా లెక్క చేయకుం డా విదేశీ భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో తొలిరోజు పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సం దర్భంగా బ్రెజిల్కు చెందిన ఫ్రాన్సిస్కో అనే భక్తు డు మాట్లాడుతూ 'మోక్షం పొందేందకు ప్రయత్నిస్తున్నాను. ప్రతి రోజూ యోగా చేస్తాను. ఇక్కడ చాలా అద్భుతంగా ఉంది. భారతదేశం ప్రపంచానికి ఆధ్యాత్మిక హృదయం. నదిలో నీళు చల్లగా ఉన్నప్పటికీ హృదయం మాత్రం వెచ్చదనంతో నిండిపోయింది' అని పేర్కొన్నారు. భారత్ చాలా గొప్పదేశమని, మొదటిసారి ఇక్కడ జరిగే కుంభమేళాలో పాల్గొంటున్నానని రష్యాకు చెందిన ఓ భక్తురాలు తెలిపారు. 'మేరా భారత్ మహాన్. కుం భమేళాలో మనం అసలైన భారత్ను చూడవ చ్చు.

కుంభమేళా జరిగే ప్రదేశంలో శక్తి ఉంది. నే ను భారత్ను ప్రేమిస్తున్నాను' అని ఆమె పేర్కొన్నారు.

త్రివేణి సంగమంలో స్నానం ఆచరిం చ డాన్ని అదృష్టంగా భావిస్తున్నట్టు స్పెయిన్కు చెం దిన భక్తుడు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ప్ర భుత్వం చేసిన ఏర్పాట్లను విదేశీ భక్తులు ప్రశంసించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలె త్త కుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్టు వెల్లడించారు. వీధులన్నీ శుభ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు.

పుణ్యస్నానం ఆచరించిన లారెన్ పావెల్ జాబ్స్ ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ సతీమణి లారెన్ పావెల్ జాబ్స్.. ఆధ్యాత్మికతపై ఇష్టంతో ఉత్తరప్రదేశ్లోని ఓ సాధువు సమక్షంలో తన పేరును కమలగా మార్చుకున్నారు. అనంత రం కాశీలోని విశ్వేశ్వరుడిని దర్శించుకున్న ఆమె.. సోమవారం తెల్లవారుజామున త్రివేణి సంగమంలో అమృతస్నానం ఆచరించారు.

రూ. 2లక్షల కోట్ల ఆదాయం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది తరలివస్తున్నారు. 45రోజులపాటు సాగే ఈ మేళా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ. 2లక్షల కోట్ల మేర ఆదాయం సమకూరుతుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తు న్నాయి.

'మహాకుంభమేళా వల్ల వాణిజ్యం, ఆర్థిక కార్యకలాపాలు భారీ మొత్తంలో జరుగుతాయి. ఒక్కో వ్యక్తి సగటున రూ. 5వేలు ఖర్చు పెట్టినా మొత్తం రూ. 2లక్షల కోట్లు అవుతుంది. హోటళ్లు, గెస్ట్హౌస్లు, తాత్కాలిక నివాసాలు, నివాస ప్రాంతాలు, ఆహారం, వస్తు వులు, ఆరోగ్య సంరక్షణతోపాటు ఇతర సేవలు వంటివి ఈ ఖర్చులో ఉంటాయి' అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండి యా ట్రేడర్స్ (సీఐఏటీ) జనరల్ సెక్రటరీ ప్రవీణ్ ఖాండేవాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకవేళ భక్తుల సగటు గనక రూ. 10వేలకు పెరిగితే రాష్టానికి చేకూరే ఆదాయం కూడా రూ. 4లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేశారు.

### తొలిరోజు 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు

ప్రయాగ్రాజ్ : ఉత్తరప్రదేశ్లోని ప్రయోగ్రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళాకు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్పమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నను" అని యోగి పేర్కొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం

'మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్లో అభివర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన చలిగాలులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలకు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారు. వయోభేదం లేకుండా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పవిత్ర స్నానాలతో పులకించిపోయారు. భజనలు, జై గంగా మయ్యా నినాదాలు మధ్య 'మహాకుంభ్' అంగరంగ వైభవంగా మొదలైంది.

# గ్రామీణ క్రీడలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనంగంటి వెంకటేష్

**ఇబ్రహీంపట్నం, జనవరి 13, (ప్రజా కలం):**

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించి గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ఎంపిక చేసి ఉన్నత స్థాయి క్రీడలకు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనంగంటి వెంకటేష్ అన్నారు..సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పొల్కంపల్లి గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాల సందర్భంగా కబ్బడీ టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ... గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేరుకు గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి కనీసం క్రీడా సామాగ్రిని అట్టి మైదానాలలో




ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కోట్ల రూపాయలు క్రీడా మైదానాల పేరుతో ఖర్చుచేసి గ్రామీణ స్థాయి యువతకు ఉ పయోగం లేకుండా పోయిందని అన్నారు. గ్రామాల్లో అనేకమంది నైపుణ్యం కలిగిన యువత ఉన్నారనీ, వారికి గత ప్రభుత్వం నుంచి కనీసం ప్రోత్సాహం లేక వెనుకపడ్డారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి యువతను క్రీడలకు ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.జంగయ్య, పి. జగన్, సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.బుగ్గరములు, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎ.వెంకటేష్, సిహెచ్ నరసింహా, టి.నరసింహా, పిఎన్ఏం జిల్లా కార్యదర్శి జి.గణేష్, సిపిఎం గ్రామ కార్యదర్శి ఎ.నరసింహా, శాఖ కార్యదర్శులు పి.యాదయ్య, ఎం.కర్ణకార్ రెడ్డి, పి.స్వామి, రైతు సంఘం మండల నాయకులు జి అశోక్, పిఎన్ఎం మండల కార్యదర్శి పి.ధనేశ్వర్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు రాఘవేందర్, సొసైటి బ్యాంక్ డైరెక్టర్ సార్ల బాలయ్య, డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి వి.శివ, పిఎసిఎస్ గ్రామ అధ్యక్షులు కె. దనంజీ, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు డి.శివ, ప్రజా సంఘాల నాయకులు, ఎ.బాలరాజు, పి.వెంకటేష్, కె.శ్రీనివాస్, కె.బాలరాజు, ఎ.పాండు, సిహెచ్ యాదయ్య, వి.దానయ్య, ఆహ్వాన సంఘం నాయకులు, వి.చరణ్, పి. శ్రీహరి, పి.సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కలం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి.

**గజ్వేల్: 13 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)**

గజ్వేల్ పట్టణంలో సోమవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ప్రజా కలం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా కలం తెలుగు దినపత్రిక మున్ముందు మరింత గుర్తింపు పొందాలన్నారు. ప్రజా కలం తెలుగు దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, తెలంగాణ ప్రజలకు, మరియు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, రిపోర్టర్ ప్రభాకర్ బైరి, శ్రీకాంత్ చారి, పాల్గొన్నారు.





## రైతు భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మందుల సామెలు

అడ్డగూడూర్ జనవరి 13 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన యువ రైతు చల్ల సోమేశ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరైన రైతు జీవిత భీమా చెక్కును సోమవారం రోజున తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు చేతుల మీదుగా మృతుడి భార్య సుభద్రకు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమయ్య గౌడ్,జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ మాజీ సర్పంచ్ చిప్పలపల్లి బాలు సింగిల్ విండో డైరెక్టర్ వేముల భిక్షం గౌడ్,గూడ శ్రీనివాస్ గౌడ్, తోట వెంకన్న,శీల వెంకన్న,చంద్రమౌళి,చిప్పలపల్లి గిరిబాబు,ముద్రబోయిన లచ్చయ్య,లింగయ్య,మందుల బిక్షం,మందుల యాదగిరి,సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదా దేవి రంగనాయకుల స్వామి కళ్యాణం

భూదాన్ పోచంపల్లి: జనవరి 13,(ప్రజా కలం ప్రతినిధి)

మండల కేంద్రంలోని కనుముక్కల గ్రామం లో శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదా దేవి రంగనాయకుల స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చిలుకమారి వంశీకృష్ణ చార్యుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని బ్రహ్మ మంత్రోచ్చరణ మధ్య నిర్వహించగా




కళ్యాణం అనంతరం భక్తులందరికీ మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి.మాజీ సర్పంచు కోట అంజిరెడ్డి, చుక్క శోభ శంకర్, మాజీ ఉప సర్పంచ్ పాక నరసింహ, పాక చంద్రయ్య, ఆర్ అండ్ బి డి కృష్ణారెడ్డి ,శోభ ,శాశ్వత గోదా కళ్యాణకర్తలు బోళ్ల సత్తయ్య, కళావతి, రంగ మధు, నూకల లింగస్వామి, రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుడు ఇటమోని బాలరాజు గౌడ్ కు 50000 రూ: ఆర్థిక సాయం

భూదాన్ పోచంపల్లి: జనవరి 13,(ప్రజా కలం ప్రతినిధి)

పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో ఇట్ట మోని బాలరాజు గౌడ్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడడం



జరిగింది ప్రమాదవశాత్తు రెండు కాళ్లు మరియు నడుము విరిగిపోవడం జరిగింది . ఈ సందర్భంగా నాయకులు 50,000వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది దీనికి సహకరించిన నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి, సన్న నరసింహ యాదవ్,ఇట్ట మోని నరేందర్ , బండారు శేఖర్ రెడ్డి, సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి , కొండమడుగు ఎల్ల స్వామి , సన్న బాల మల్లేష్ , శ్రీరామ్ పాండు , పుట్టపాక వెంకటేష్ గౌడ్ , ఇట్ట మోని నరసింహ గుండ్ల నవీన్ గౌడ్ , మునుకుంట్ల లక్ష్మణ్ గౌడ్,ఇట్ట మోని మహేష్ , సిద్దగోని మహేష్ గౌడ్, గోదాసు శ్రీశైలం ,పాల్గొన్నారు.

## భోగి పండుగ సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, జనవరి 13 ( ప్రజా కలం ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భోగి పండుగ సంక్రాంతి కనుమశుభాకాంక్షలు తెలిపారు. ఈ భోగి పండుగ ప్రజలందరికీ సకల భోగ భాగ్యాలను సుఖ సంతోషాలను అందించాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఆలేరు నియోజకవర్గ ప్రజలపై అలాగే రాష్ట్ర ప్రజలందరిపైఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

# గ్రామస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలి

## - సిపిఎం జిల్లా నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి




వలిగొండ జనవరి 13 ప్రజాకలం:

గ్రామస్థాయి నుంచి క్రీడాకారులను ఎంపిక చేసి మండల స్థాయి జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి క్రీడలకు క్రీడాకారులను ఎంపిక చేసి ఉన్నత స్థాయి క్రీడలకు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని,సిపిఎం జిల్లా నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధి లోని పులిగిల్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన కబడ్డీ,వాలీబాల్ పోటీలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతులుగా షీల్డ్ 3016 రూపాయలను,ద్వితీయ బహుమతిగా 2016 రూపాయలను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించి వారికి పలు రకాలుగా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు కొమ్మిడి లక్ష్మారెడ్డి, జక్కా వెంకట్ రెడ్డి,బండారి ఎల్లయ్య,పైళ్ళ రవీందర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,వాకిటి వెంకట్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి,వరికుప్పల సతీష్, వడ్డేమాన్ మధు,రవి, మారబోయిన ముత్యాలు,దొడ్డి బిక్షపతి,బుగ్గ వినోద్, వేముల జైపాల్,వేముల జ్యోతిబాసు, దుర్గా ఉదయ్,మరబోయిన ప్రశాంత్, సతీష్,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్

హైదరాబాద్, జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి):



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని,సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు వారి సంస్కృతి సాంప్రదా యాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, సంక్రాంతి సందడి, కనుమ మధు రమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టా లని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ఆర్టీఐ కార్యక ర్తలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా భోగి పండుగ వేడుకలు



ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం ప్రజలు భోగి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే తలస్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి తమ తమ లోగిళ్ళలో భోగిమంటలు వేశారు. అనంతరం తమ వాకిలలో అందమైన రంగవల్లులు వేసి మురిసిపోయారు. అలాగే తమ ఇళ్లలో చేసిన పిండి వంటలను కుటుంబ సమేతంగా కూర్చొని ఆరగించారు. చిన్నారులు, యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి సందడిగా గడిపారు. దాబాలపై, ఖాళీ స్థలాల్లో ఎటు చూసినా గాలిపటాలు ఎగురవేస్తున్న యువకులే కనిపించారు.

## ఈనెల 15 నుండి 17 వరకు క్రికెట్ టోర్నమెంట్




ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని బస్ డిపో గ్రౌండ్లో ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు తన అమ్మానాన్నల జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తెలిపారు. ఈ టోర్నమెంట్ కు ఎల్లారెడ్డి మండలంలోని క్రీడాకారులకు మాత్రమే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

ఇందులో విజేతగా నిలిచిన వారికి మొదటి బహుమతి కింద 12,777 రూపాయలు, రెండో బహుమతి కింద 8,777 అందజేయడం జరుగుతుంద న్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఆయా గ్రామాలకు క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల 14వ తేదీన సాయంత్రం ఏడు గంటలకు డ్రా తీయడం జరుగుతుందని, మిగతా పూర్తి వివరాల కోసం పట్టణంలోని అమ్మ ఫ్లెక్సీ సెంటర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయుత




గజ్వేల్ నియోజకవర్గం:13 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా సోమవారం గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ వద్ద అల్పాహారంతో పాటు కేక్ కటింగ్ చేసి హాస్పటల్లో పేషెంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు అనంతరం బంగ్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన నాగమణి అనారోగ్యంతో మృతి చెందడంతొ వారి భర్త మతిస్థిమితం కోల్పోయి అనాధలైన ముగ్గురు పిల్లల పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్న వారి కుటుంబ పరిస్థితి చూచి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చి యాభై కిలోల బియ్యాన్ని వెయ్యి రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు లయన్ మల్లేశం గౌడ్, సెక్రటరీ లయన్ అజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ లయన్ దొంతుల సత్యనారాయణ, డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ సెక్రెటరీ లయన్ పరమేశ్వర చారి, జోన్ చైర్మన్ లయన్ నేతి శ్రీనివాస్ గుప్తా లయన్, రాము, నర్సింలు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అడ్డగూడూరు మండల కేంద్రం లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

అడ్డగూడూర్ జనవరి 13 ( ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూర్ మండల కేంద్రంలోని ZPHS పాఠశాల స్థల ప్రాంగణంలో రేపు 14 తారీకున సంక్రాంతి రోజు జరగబోయే ముగ్గుల పోటీల కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేల్ విచ్చేయుచున్నారని



టి పి సి సి రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు తెలిపారు.ముగ్గుల పోటీలకు అడ్డగూడూర్ మండల కేంద్రంలో గల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలేంల విద్యాసాగర్ ,అడ్డగూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూల పెల్లి సోమిరెడ్డి, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, అడ్డగూడూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల పవన్, మహిళా విభాగం నాయకురాలు దాసరి వీరలక్ష్మి,గుత్త వినోద,బొల్ల బువమ్మ సీనియర్ నాయకురాలు, ఆసర్ల వీరమల్లు,నారాబోయిన కుమార్, కందుకూరి నరేష్,బండ నరేందర్,అసర్ల బీరుమల్లు,బాలేంల మధుకర్, బాలేంల జీవన్, ఊడుగు మల్లేష్, పెరమాండ్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కార్యాలయం పై జరిగిన దాడికి నిరసన వ్యక్తం చేస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులు

అడ్డగూడూర్/జనవరి13(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి BRS పార్టీ జిల్లా కార్యాలయం పై జరిగిన దాడిని నిరసిస్తూ అడ్డగూడూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా BRSV తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,బాలెంల అరవింద్ మాట్లాడుతూ రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ నియంత లాగవ్యవహారిస్తూ ప్రశ్నించే నాయకుల పై దాడులు చేస్తూ పార్టీ ఆఫీస్ లపై దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. ప్రజా సమస్య ల పై మాట్లాడితే దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు. జిల్లా కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమం లో గజ్జెల్లి రవి BRS పట్టణ ప్రధాన కార్యదర్శి, టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాసరి బాలరాజు,బాలెంల అయోధ్య, గూడెపు పరమేష్,బాలెంల రామకృష్ణ, వరిగడ్డి లోకేష్, బాలెంల మల్లయ్య,బాలెంల నర్సయ్య,బాలెంల రాజు,బాలెంల బాబు రావ్,పయ్యావుల మాత్యగిరి,ఏలిజాల సామెల్ తదితరులు పాల్గొన్నారు

## భోగి మంటల ద్వారా కష్టాలు నష్టాలు వెళ్లిపోయి భోగభాగ్యాలు కలగాలని కోరుకుంటున్నా

### ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

యాదగిరిగుట్ట, జనవరి 13 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా: యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిలయం ముందు భోగి మంటలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ భోగి మంటల ద్వారా కష్టాలు నష్టాలు వెళ్లిపోయి భోగభాగ్యాలు కలగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరుకున్నారు. ఈ భోగి మంటలు కార్యక్రమంలో యాదగిరిగుట్ట కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గోదా రంగనాథుని పూజ

గజ్వేల్:13 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో బోడ బాలకిషన్ మంజుల స్వగృహంలో గోదా రంగనాథుని



పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యుల బృందం చే ఘనంగా జరిపిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవచింతనతో ధర్మం వైపు ఉండాలన్నారు.ప్రతి ఒక్కరు ఒత్తిడితో ఉన్న ఈ రోజులలో దైవచింతనతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక దృఢత్వంతో పాటు అన్ని కార్యక్రమాలు సజావుగా సాగుతాయ అన్నారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, భాను ప్రకాష్, శ్రీకాంత్, దీప, భవాని, రమేష్ , ప్రేమలత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## మంద జగన్నాథం చిత్రపటానికి నివాళులు అర్పించిన ఆమనగల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పత్య నాయక్

అమనగల్, జనవరి 13, (ప్రజా కలం)

అమనగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్



మాజీ ఎంపీ కీర్తిశేషులు డాక్టర్ మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆమనగల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పత్య నాయక్, మాజీ వార్డ్ మెంబర్ వసుపుల సాయిలు, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్,యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దూరి ఆనంద్, రమేష్ నాయక్, జంతుక యాదయ్య, కాలే విక్రమ్, భయ్యా దేవేందర్, ఉమ్లా నాయక్, వరికుప్పల గణేష్, మహేష్ నేత, రామల మహేష్,తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబన్నీ పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్..

గజ్వేల్ నియోజకవర్గం:13 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మండలంలోని మక్త మాసన్ పల్లి గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిట్యాల స్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మార్కెట్



కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల పలు అనారోగ్య సమస్యలు సంభవించి మృత్యువాత పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైర్యము చెప్పడం జరిగింది. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారు పార్టీకి చేసిన కృషిని గుర్తు చేయడం జరిగింది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారస మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్. ర్యాకల్ యాదగిరి, మజ్జు, పిట్ల యాదగిరి కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ

గజ్వేల్ :13 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు,ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు, దారం, చరక ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ మకర సంక్రాంతి సందర్భంగా చిన్నారులకు పతంగులు అందజేయడం సంతోషంగా ఉందని పతంగులు ఎగరవేయడంలో ఆనందం ఉంటుందని, పతంగి చిన్నారి అయితే దారం చరక తల్లిదండ్రులని దారం చరక ఉంటే పతంగి బాగా ఎగురుతుందని అది ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకొని తల్లిదండ్రును, గురువులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య, కైలాస ప్రశాంత్, కాశీనాథ్, వాసవి క్లబ్ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## కోడి పందాలు నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు

### -హైకోర్టు ఆదేశాలు ఉన్నా తగ్గేదేలే అంటున్న పందెం రాయుళ్లు



మధిర జనవరి 13 ( ప్రజా కలం న్యూస్)

తెలంగాణ సరిహద్దులో ఉన్న ఆంధ్ర ప్రాంత గ్రామాల్లో కోడిపందాలు ముమ్మరంగా నిర్వహించేందుకు పందెం రాయుళ్లు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి పర్వదినాన ఆంధ్రప్రదేశ్లో సాంప్రదా యంగా అనేక సంవత్సరాలు నుండి కోడిపందాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. న్యాయస్థానాలు కోడిపందాలను అడ్డుకోవాలని హెచ్చరించినా, సాంప్రదాయం పేరుతో సంక్రాంతి మూడు రోజులు పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనేకచోట్ల కోడిపందాలను నిర్వహించేందుకు బరులు ఏర్పాటు చేశారు. మధిర నియోజక వర్గానికి కూత వేట దూరంలోనే ఆంధ్ర సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు అనేక ఏర్పాట్లు చేశారు. మధిరకు సరిహద్దునున్న ఆంధ్ర గ్రామాలైన జొన్నలగడ్డ, ఊటుకూరు, నెమలి, వినగడప, పెనుగంచిప్రోలు, వత్సవాయి, లింగాల, చీమలపాడు, తిరువూరు, మైలవరం, పెద్దాపురం తదితర గ్రామాల్లోని మామిడి తోటలో కోడిపందాలు, గుండాట, జోదం నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మామిడి తోటలో ప్రత్యేకంగా బరుల ఏర్పాటు చేసి వాటి చుట్టూ రక్షణగా రాతి స్తంభాలను పాతి వాటికి ఇనుప తీగతో ప్రత్యేకంగా కంచెను ఏర్పాటు చేశారు. బరుల్లో భారీ తెరలు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు.కోడి పందాలు నిర్వహించే చోట పందెం రాయుళ్లకి, చూసేందుకు వచ్చే వారికి, వీఐపీలకు మాంసాహారంతో భోజనం, బెల్ట్ షాపులు సైతం అందుబాటులో ఉంచారు. తెలంగాణ రాష్ట్రంలో కోడిపందాలుపై నిషేధం ఉండటంతో ఆంధ్ర సరిహద్దులో ఉన్న మధిర నియోజకవర్గం నుండే అత్యధికంగా పందెం రాయుళ్లు ఆంధ్రకి తరలి వెళ్లేందుకు సిద్ధ మయ్యారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

### -రూ.5016/-లు అందజేసిన మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు.

### -అన్న ప్రసాద వితరణ అందజేసిన బి ఆర్ ఎస్,అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్




రామగిరి,జనవరి13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)మండలం రత్నాపూర్ గ్రామం పంచాయతీ పరిధిలో సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.గురుస్వాములు ప్రకాశం,ఓసీపీ-2 విశ్రాంత ఉద్యోగి రమణారెడ్డి,13 మంది అయ్యప్ప స్వాములు కొండు వేణుగోపాల్,కెక్కర్ల మోహన్,ఏకుల సతీష్,వేగోలపు కుమార్,అబ్బ తిరుపతి,సల్పాల సురేష్,రంజిత్,కేక్కర్ల వెంకటేష్,బబ్లు,గణేష్,రాజేష్,మణికంఠ తదితరులకు ఇరుముడి కట్టారు.గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత రావు అన్న ప్రసాద వితరణ చేయగా,మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5 వేల నగదును అయ్యప్పలకు అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ దర్మల సంపత్,మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్,కాపరబోయిన భాస్కర్,మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్,స్థానికు నాయకులు వేగోలపు మల్లయ్య,సందవేణ కుమార్,దామేర శ్రీనివాస్,గుమ్మడి ప్రసాద్,కొండువేణు మాధవ్,దర్మల సాయి చరణ్,చిదురల శివ శంకర,వరప్రసాద్,మహేష్,బాద్రపు రంగయ్య, గుండయ్య,ముజీబ్ భాయ్,మెడగొండ. రాజన్న,ముక్కెర. మనిదీప్ ముక్కెర,మేకల రమేష్,బైన సతీష్,సుంక మధుకర్, సోమేష్,కార్తీక్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

పెద్దపల్లి,జనవరి 13:(ప్రజాకలం ప్రతినిధి)

పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో కొమ్ము అభిలాష్ ఆద్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించా రు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ రకాల రంగవల్లులు వేశారు.న్యాయ నిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతల ను ఎంపిక చేశారు.ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన జైపాల్ రెడ్డి,సాదుల వెంకటేశ్వర్లు,అనిల్ చారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో



సొన్నాయిటకం రమ్య,కవిత,వాణి, తిరుమల,స్వర్ణలత, పద్మ,శ్రీలత,శ్వేత, పావని,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### -ఎస్ఐ చంద్రకుమార్




రామగిరి,జనవరి 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని రామగిరి మండల ఎస్సై చంద్రకుమార్ అన్నారు.సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్,డైరెక్టర్స్,మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి విన్యూత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా యమధర్మరాజు వేషధారణతో వాహన చోదకులు వాహనంపై వెళుతున్నప్పుడు హెల్మెట్ ధరించనివారు తమ వెంటనే ప్రమాదం ఉందని తెలుపుతూ,ధరించిన వారికి పూలు ఇచ్చి అభినందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు అలాగే ప్రజలు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం,రోడ్డు భద్రతా చర్యలు పాటించకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణం.రాంగ్ సైడ్ డ్రైవింగ్,రోడ్డు భద్రతా నియమాలు లేకపోవడం,చర్యలు,అతివేగం,మద్యం తాగి వాహనాలు నడపడం మొదలైన వాటి వల్ల రోడ్డు ప్రమాదాల గురించి మనం ఎప్పుడూ వార్తల్లో లేదా మా స్నేహితుల ద్వారా వింటూనే ఉంటాం.చాలావరకు ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వలన జరుగుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబం గురించి ఆలోచించి హెల్మెట్ ధరించాలని,మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చినట్లయితే ఏదైనా జరిగితే మైనర్లపై మరియు వాహన యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది.ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపడం చాలా ప్రమాదకరం మీతో పాటు తోటి వారికి కూడా నష్టం చేకూరుస్తుంది.వాహనం నడిపేటప్పుడు అన్ని రకాల పత్రములను వెంట ఉంచుకోవాలని తెలిపారు.అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదంతో కుటుంబం చిన్న భిన్నం అయ్యే అవకాశం ఉందని కావున అందరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్,కళాదర్ రెడ్డి వీరితో పాటు పోలీసు సిబ్బంది శ్రీనివాస్,చంద్రమౌళి,రాజ్ కుమార్,క్లబ్ సభ్యులు శ్రీనివాస చారి,సురేష్ మరియు సింగరేణి యువ బలగం సభ్యులు క్రాంతి,సంతోష్ ,శ్రీనివాస్ రెడ్డి,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి, అన్నకు తీవ్ర గాయాలు



మధిర జనవరి 13( ప్రజా కలంన్యూస్)

మధిర ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ము దుర్గాప్రసాద్, అజయ్ ఇద్దరు అన్నదమ్ములు.మధిర నుండి బైక్ పై వస్తుండగా బయ్యారం సమీపంలో వీరిని మట్టి లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. తమ్ముడైన దుర్గాప్రసాద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.అన్న అయినా అజయ్ కు తీవ్రగాయాల య్యాయి. స్థానికుల సహాయంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు చనిపోయిన దుర్గాప్రసాద్ మృతదేహాన్ని ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ సహాయంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

## అత్యాశకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దు..

### పండుగను కుటుంబసభ్యులతో జరుపుకోవాలి..

### తల్లాడ ఎస్సై కొండలరావు సూచన..

తల్లాడ జనవరి 13 (ప్రజా కలం న్యూస్ ):

సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో



జరుపుకోవాలని తల్లాడ ఎస్సై కొండలరావు సూచించారు. యువత కోడిపందాలు, పేకాట, జూదం తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఒక్కసారిగా సంపాదించాలనే అత్యాశకు పోయి బెట్టింగులు, పందేలకు పాల్పడితే కుటుంబాలు చిందరవందర అవుతాయని అన్నారు. కష్టపడిన సొమ్ముకే విలువ ఉంటుందని, ఎవరూ కూడా డబ్బు వస్తుందనే అత్యాశకు పోయి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. యువత మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, చట్టాలు కఠినంగా ఉన్నందునా జాగ్రత్తగా ఉండాలన్నారు. పండుగ పూట కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో ఆనందోత్సాహాల నడుము ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## స్వచ్ఛంద సేవకుడు మాదాసు లింగయ్య

కమాన్ పూర్,జనవరి13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతినిత్యం స్వచ్ఛందంగా గత కొంత కాలంగా మండల కేంద్రంలోని రాంనగర్ కు చెందిన మాదాసు (పొట్టి) లింగయ్య సేవ చేస్తున్నారు. ఆ. అంబేద్కరుడిపై ఉన్న అభిమానం..మమకారంతో.. ప్రతి నిత్యం అంబేద్కర్ విగ్రహం ప్రాంగాణంలో గల గడ్డి పెంపుదల కోసం నీళ్లు పట్టడంతో పాటు అందులో పెరిగే కలుపు మొక్కలను తొలిగిస్తూ.తనకు అంబేద్కర్ పై ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నాడు.అతను పేదరికంలో ఉన్నా.తన జీవనోపాది కోసం కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవన ప్రయాణం సాగిస్తున్నాడు.అంబేద్కర్ జయంతి,వర్ధంతి కార్యక్రమాల్లో జనంలో ఒక్కడిగా పాల్గొంటూనే ఉంటాడు.వక్తల మాదిరిగా పెద్ద పెద్ద ఉపాన్యాసాలు అతను ఇవ్వక పోయిన కానీ అతను తన అభిమానాన్ని మాత్రం అంబేద్కర్ పై తన సేవతో చాటుతున్నాడు.అనూహ్య రీతిలో సోమవారం మాదాసు లింగయ్య అంబేద్కర్ విగ్రహం ప్రాంగాణంలో గల గరికలో కలుపు మొక్కలను తీసివేస్తూ.ఆ గరికకు నీళ్లు పడుతూ కనిపించాడు.ఈ క్రమంలో అతన్ని పాలకరించగా.ఈ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పని చేయమని ఎవరైనా చెప్పారా.కూలికి పని చేస్తున్నావా అని ప్రశ్నించగా అతను ఎమన్నాడంటే.నేను ప్రతి నిత్యం వాకింగ్ కు వెళ్లే సమయంలో ప్రతి నిత్యం అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో గరిక తో పాటు మొక్కలకు నీలు పడుతుంటాను,అలాగే ఇందులో పెరిగే కలుపు మొక్కలను కూడ తొలిగిస్తుంటాను అని వెల్లడించారు.ఈ విషయం విని అక్కడ ఉన్నవారు హ్యాట్సాఫ్..మాదాసు లింగన్న అంటూ ప్రతి ఒక్కరూ కొనియాడారు.



# సమతా సైనిక దళ్ బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేస్తుంది



**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 13:**

సమతా సైనిక్ దళ్ (ఎస్.ఎస్.డి) గత 2రెండు రోజుల పాటు సైనిక శిక్షణ, అంబేద్కరిజం పై తరగతులు జిల్లా నిజమాబాద్ అడివి మామిడిపల్లి గ్రామంలో విజయవంతంగా జరిగాయి. ఇవీ డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డి.ఎల్ మాలజీ ఊర్ఫ్ ఇత్వార్పేట లింగన్న ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ శిబిరంలో వివిధ రాష్ట్ర, జిల్లాలకు చెందిన బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బి.ఎస్.ఐ) ఆధీనంలోని ఎస్.ఎస్.డి ప్రతినిధులు హాజరైయ్యారు. ముఖ్యంగా బి.ఎస్.ఐ నేషనల్ ఆర్గనైజర్ సంజయ్ భోధి, ఎస్.ఎస్.డి ఉత్తర తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ నారాయణ వాగ్మారే, ఉత్తర తెలంగాణ అధ్యక్షులు ప్రభాకర్ గద్వాలే, కర్ణాటక రాష్ట్రం నుంచి విచ్చేసిన సైనిక ట్రైనర్లు జగన్నాథ్ కాంబ్లీ, సంతోష్ పూలే అనే మేజర్లు పాల్గొని కార్యకర్తలకు అద్భుతమైన తర్ఫీదు ఇచ్చారు. అనాడు డాక్టర్ అంబేద్కర్ ఆశించినట్లు తమ ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజల్ని క్రమశిక్షణలో ఉంచడానికి, బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ, ప్రతి పోరుకు ఎస్.ఎస్.డి కవచంగా ఉండాలన్న లక్ష్యాన్ని నెరవేర్చడం జిల్లాలో ప్రారంభంమైనదని డి.ఎల్ మాలజీ ఈ సందర్భంగా వెల్లడించారు. శిక్షణ అనంతరం సమతా సైనిక దళ్ ప్రత్యేక జెండాకు కార్యకర్తలు పరేడ్ రూపంలో సెల్యూట్ చేసి ముగింపు చేశారు. 2రోజుల పాటు జిల్లా కార్యకర్తలు అనంత స్పూర్తిని పొందారని, ఇలాంటివి ప్రతి మండలంలో క్రమం తప్పకుండా జరపాలని నూతనంగా ఎన్నికైన ఎస్.ఎస్.డి కార్యవర్గం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని నుంచి, జగిత్యాల్ జిల్లా నుంచి కైత శంకర్, జిల్లా కార్యదర్శి జిన్నా జనార్దన్, కోశాధికారి జిన్నా ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డీసీ గంగాధర్, తెడ్డు శేఖర్, బండారి రాములు లతోపాటు గ్రామ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడలో దగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భోగి పండుగ వేడుకలు..

తల్లాడ జనవరి 13( ప్రజాకలం న్యూస్ ):

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం తెల్లవారుజామున కుటుంబ సమేతంగా భోగిమంటలు వేసి ఆనందంగా గడిపారు. కులమతలకు అతీతంగా అందరూ కలిసి వేడుకలను



జరుపుకున్నారు. స్థానిక గ్రామస్తులు, యువకులు, మహిళలు భోగిమంటల వేడుకల సంబరాలు చేసుకున్నారు. డూ డూ బసవన్న ఆటలు, గంగిరెద్దుల నృత్యాలు, సంక్రాంతి గేయాలతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ఆయన పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొక్కా కృష్ణార్జున రావు, పోలేపల్లి నాగేశ్వరావు, గుడిపల్లి సత్యం, మొక్క సత్యనారాయణ. పెరిక రాము, అనువాల రామకృష్ణ. మొక్క నరసరావు. నేలపూలు లాలయ్య. మొక్క సైదులు. అయ్యప్ప, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిసంఘం ఆధ్వర్యంలో ఘనంగా భోగి పండుగ వేడుకలు..

తల్లాడ జనవరి 13( ప్రజా కలం న్యూస్ ):

తల్లాడలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం వేకువ జామునే భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు.



డు డూ బసవన్నల పాటలు, గంగిరెద్దులు నృత్యాలను అందరు కలిసి తిలకించారు. దీంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పండుగను ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల గోపాల్ రెడ్డి, నరాల వెంకటేశ్వర్ రెడ్డి, దగ్గుల జమలారెడ్డి, షేక్ చాంద్ పాషా, దగ్గుల ఆప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## - అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి

అనంతగిరి మండలం జనవరి 13 (ప్రజా కలం)



అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని,రైతులు పాడి పంటలతో తులతూగి,ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం,శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు.

ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు,స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని,సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.

# గజ్వేల్ లో... ఘనంగా కైట్ ఫెస్టివల్

## -ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి




**గజ్వేల్:13 జనవరి (ప్రజా కలం ప్రతినిధి)**

సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి సంబురాలు అద్దం పడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలో కైట్ ఫెస్టివల్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాలలో చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేయడం ప్రత్యేకతగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంతోషాల మధ్య గడుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అయితే మూడు రోజులపాటు కనుమ, భోగి, మకర పండగలు నిర్వహించుకుంటూ ఉండగా కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో సందడి చేసుకోనున్నట్లు చెప్పారు.

గోదావరి జిల్లాల్లో కోడిపందాలకు పెట్టింది పేరని, అయితే ఆర్థికంగా నష్టపోతుండడంతో తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వం నిషేధించినట్లు పేర్కొన్నారు. అయితే అత్యంత ప్రమాదమైన చైనా మాంజ వినియోగించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూం రెడ్డి, ఆయా మండలాల పార్టీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, రవీందర్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, విజయలక్ష్మి సత్యనారాయణ, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మథిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హరినాథ్ గుప్త, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ అంక్షా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, ఈదుగాని శివులు, నాయకులు మహిపాల్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, జహీర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, జగ్గయ్య గారి శేఖర్, సారిక శ్రీనివాస్ రెడ్డి,అంజా గౌడ్, వెంకట్రాంరెడ్డి, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాజుపొడితో తయారు చేసే చైనా మాంజా అత్యంత ప్రమాదకరం

## వన్యప్రాణులు, యువత, చిన్నారులు మృత్యువాత

## నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష, జరిమానా తప్పదు

## గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్



**గజ్వేల్: 13 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి)**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా గాలిపటాలు ఎగరవేయడం ప్రత్యేకతగా నిలుస్తుండగా, తెలిసి తెలియని కారణంగా చైనా మాంజా వినియోగంతో వన్యప్రాణులు, యువత, చిన్నారులు మృత్యువాత పడుతున్నట్లు గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్, సెక్షన్ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం చైనా మాంజాను నిషేధించడంతో గజ్వేల్ పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని దుకాణాల్లో చైనా మాంజా విక్రయం అరికట్టేందుకు ఆకస్మిక దాడులు చేపట్టి పలు దుకాణాల్లోని చైనా మాంజాను స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. సంక్రాంతి పర్వదినాల్లో పతంగులు ఎగరవేయడం ప్రతి ఒక్కరికి ఇష్టం, అయితే గాజుపొడి, సింథటిక్, నైలాన్ తదితర పదార్థాలతో తయారుచేసే పదునైన చైనా మాంజా పక్షులు, మానవులు, పర్యావరణానికి చేటు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చైనాలో తయారుచేసి అక్రమంగా దేశంలోకి పంపించి విక్రయిస్తున్న మాంజా ప్రమాదకరమని తెలిసినప్పటికీ కొందరు గుట్టు చాటుగా విక్రయిస్తూ ప్రాణాలు పోవడానికి కారణంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. చైనా మాంజాతో జరిగే అనర్థాలు, దుష్పరిణామాలు, పొంచి ఉన్న ముప్పు, ప్రమాదంపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకోసం యువత ముందుకు వచ్చి ప్రజల్లో చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. నిషేధిత చైనా మాంజా ప్రాణ సంకటంగా మారిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చైనా మాంజా వినియోగాన్ని నిషేధించడంతో అక్రమంగా విక్రయిస్తే చట్ట ప్రకారం జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. పండగపూట విషాదానికి కారణమైతున్న చైనా మాంజా విక్రయ దారులు, వినియోగదారులపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం కూడా అమలు చేస్తున్నట్లు చెప్పారు. సంక్రాంతి పండగ దినాల్లో తమదే పై చేయి కావాలనే లక్ష్యంతో చైనా మాంజాతో గాలివటాలు ఎగరవేస్తూ ప్రమాదాలకు కారణం అవుతుండగా, పద్ధతి మార్చుకోని పక్షంలో చర్యలు తప్పవని వివరించారు.

# మా జనాభా నిష్పత్తి ప్రకారం మాకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

## - సీఎంకు బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**అనంతగిరి మండలం జనవరి 13 (ప్రజా కలం)**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన ప్రకారం మేం ఎంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు సోమవారం ఆయన అనంతగిరి మండల కేంద్రంలో బీసీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా బీసీ నాయకులుగా చెప్పుకుంటున్న వారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీలకు 45 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బీసీలకు 50% రిజర్వేషన్ ఇవ్వాలని హైదరాబాదులో కూర్చుని తరచూ పత్రిక ప్రకటనలు గుప్పిస్తున్నారని, కానీ ఎవరి దయాదాక్షిన్యాలు బీసీలకు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణనలో ఏ కులం వారికి ఎంత శాతం జనాభా ఉందో అంతే శాతం రిజర్వేషన్ కల్పించాలని తద్వారా బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కోసం చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తరచూ పార్టీ మారే బీసీ నాయకులు, తరచూ సంఘాలు మారి కొత్త కొత్త సంఘాల పేరుతో పత్రిక ప్రకటన ఇచ్చే బీసీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని 42 శాతం అనేది బీసీల ఆకాంక్ష కాదని జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్ కావాలని బీసీల ఆకాంక్ష అని అందుకోసం త్వరలో హైదరాబాదు కేంద్రంగా రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు

ఈ కార్యక్రమం లో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొద్దుపల్లి సుందరయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణాచారి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి పాల్గొన్నారు

# వినతిపత్రం సమర్పించిన బోనకల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం

మధిర జనవరి 13( ప్రజా కలం న్యూస్)

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కుని కలిసి వినతిపత్రం సమర్పించిన బోనకల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు సుంకర రామారావు తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బంధం అచ్చయ్య, బోనకల్ మండల అధ్యక్షుడు తోట లింగయ్య బోనకల్ మండలంలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలిసి రేషన్ డీలర్లకు 2023 ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నెరవేర్చాలని వినతిపత్రం సమర్పించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ సుంకర రామారావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బంధం అచ్చయ్య, బోనకల్ మండల ప్రెసిడెంట్ తోట లింగయ్య, రావినూతల డీలర్ కోల కొండ, బోనకల్ రేషన్ డీలర్ అశోక్ కుమార్ పాల్గొని వినతిపత్రం సమర్పించి వివరించడం జరిగినది



# కన్నుల పండువగా గోదా రంగనాయకుల కళ్యాణం

కమాన్ పూర్,జనవరి13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)కమాన్ పూర్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో సోమవారం దనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహాలను అలంకరించి వేదిక పై ఆసీనులను చేసి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా,సంప్రదాయబద్దంగా మంత్రోశ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా రంగనాథస్వామిల కళ్యాణ విశేషాలను వేద పండితులు భక్తులకు ఆసక్తికరంగా వివరించారు. స్వామి వారి కళ్యాణోత్సవం సందర్బంగా భక్తులు పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేదంపండితులు భక్తులకు ఆశీర్వాచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సముద్రాల వేణుగోపాల చార్యులు, శ్రీనివాస చార్యులు,రామానుజంలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా గోదాదేవి రంగ నాయకుల కళ్యాణం...

ఇబ్రహీంపట్నం జనవరి 13( ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని గోదుర్, వర్షకొండ గ్రామంలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయలలో గోదాదేవి(అండలమ్మా) రంగ నాయకుల కళ్యాణం




మహోత్సవం సోమవారం అర్చకులు అధ్వర్యంలో జరిగింది. గోదాదేవి రంగ నాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు దొంతుల శ్యామల తుక్కారం, మాజీ ఎంపీటీసీ ఫోనుకంటి వెంకటి, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, గ్రామభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి వెంకటస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ బండి పెద్ద గంగారెడ్డి, అర్చకులు దయాత్రి లక్ష్మి నరసింహా స్వామి చార్యులు, అన్వేష్ చార్యులు, రామ లక్ష్మణ చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చీకటి మయం చేసింది..

### -రామగుండంలో వెలుగులు నింపటమే నాలక్ష్యం...

### -ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని, జనవరి 13: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం నియోజక వర్గాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం చీకటి మయం చేసిందని. నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చేసి వెలుగులు నింపటమే తన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని రైల్వేస్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను సోమవారం పరిశీలించి మాట్లాడారు. ఈ షాపింగ్ కంప్లెక్స్ ను రూ.50 లక్ష్యలతో నిర్మిస్తున్నామని అన్నారు. 10 వేల కోట్లతో త్వరలో రామగుండంలో జెన్కో ఆధ్వర్యంలో నూతన విద్యుత్ ప్లాంట్ నిర్మానానికి శ్రీకారం చుట్టను న్నామని. రూ.2 కోట్ల నిధులతో పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో అదనపు గదులనిర్మాణం చేపడతామనీ అంతర్గాం, పాలకుర్తి మండలాలలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకోసం రూ.15 కోట్ల నిధులు మంజూరు చేశామని,

ఈ రెండు మండలాల రైతులసాగు భూముల కోసం లిఫ్ట్ ఇరిగేషన్ త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్ కుమార్, డివిజన్ కార్పొరేటర్ కన్నూరి నతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కోరుకంటి ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం..

గోదావరిఖని, జనవరి 13: (ప్రజా కలం ప్రతినిధి)

కోరుకంటి ప్రిమియర్ లీగ్ 4 సేషన్ క్రికెట్ పోటీలు సోమవారం జనగామ 9 వ డివిజన్ లో ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ లో 24 జట్లు పాల్గొన్ననున్నాయని. రామగుండం నియోజకవర్గం లోని యువతలో క్రీడ ప్రతిభను వెలికితీసేందుకే మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గత 5 సంవత్సరాలుగా ఎంతగానో కృషి చేశారని డివిజన్ కార్పొరేటర్ జనగాం కవిత సరోజిని, బిఆర్ఎస్ పార్టీ గంగానగర్ పట్టణ అధ్యక్షులు అచ్చ వేణు, రామగుండం పట్టణ అధ్యక్షుడు బోడ్డుపల్లి రవీందర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డు రవీందర్ ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గం స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని, ఫైనల్లో విజయం సాధించిన జట్టుకు 20 వేల నగదు రూపాయలు, ద్వితీయ జట్టుకు 10వేల రూపాయలు, జట్టుకు 5000 రూపాయలు నగదు అందించడం జరుగుతుందని టోర్నమెంట్ నిర్వహకులు జితేందర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కలవేణి రవీందర్,బుర్ర వెంకటేష్, తిరుపతి, రమేష్, అతిరుద్దీన్ లు పాల్గొన్నారు.




# పోచమ్మ మైదాన్ భవనాల కూల్చివేత పై స్టేటస్ కో ఆర్డర్..

### -హై కోర్ట్ ను ఆశ్రయించిన భవన యజమానులు

### -ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర హైకోర్టు

గోదావరిఖని, జనవరి 13: (ప్రజా కలం ప్రతినిధి)

పోచమ్మ మైదాన్ లో ని భవనాలను కూల్చి వేయద్దంటూ శనివారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్టేటస్ కో ఉత్తర్వులను జారీ చేసింది. సర్వే నెంబర్ 693 జనగాం శివార్ లోని 39గుంటల స్థలం లో నిర్మించిన 9 భవనాలను రోడ్ వెడల్పు పేరిట కూల్చరదని భవన యజమానులైన పోతు రాజు తో పాటు మరో తొమ్మిది మంది హై కోర్ట్ లో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు లో ప్రతి వాదులుగా రాష్ట్ర ప్రభుత్వ మునిసిపల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, మున్సిపల్ డి ఎం ఏ, పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఆర్ జి 1 జి ఎం, ఎస్ హెచ్ ఓ,జి డి కె వన్ టౌన్ తోపాటు మరో 4 గురి పై ఈ పిటిషన్ దాఖలు చేసారు. దీంతో ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ కె. లక్ష్మణ్ ఈ స్టేటస్ కో ఉత్తర్వులను జారీ చేశారు. ప్రతి వాదులు స్టేటస్ ఉత్తర్వులను ఉల్లంఘించినచో కోర్ట్ తీవ్రంగా పరిగణిస్తామని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో తండ్రి, కుమారుడు మృతి..

### - అజాగ్రత్తగా పార్కింగ్ చేసిన లారీ ని డికొట్టిన కారు

### - మృతుడు సింగరేణి ఉద్యోగి - ముగ్గురికి తీవ్ర గాయాలు.

గోదావరిఖని, జనవరి 13: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని 1 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రహదారి పై సోమవారం తెల్లవారు జామున జరిగిన రొడ్డు ప్రమాదం లో అంబేద్కర్ నగర్ కు చెందిన సింగరేణి ఉద్యోగి గిన్నరాపు సతీష్ (32), అతని 11 నెలల కుమారుడు నవిష్ మృతిచెందారు. వివరాలలోకి వెళ్తే..అంబేద్కర్ నగర్ కు చెందిన జీడీకే 11 ఇంక్లైన్ ఉద్యోగి గిన్నారపు సతీష్ ,అతని భార్య కీర్తి,అతని కుమారుడు నవీష్ , సతీష్ బావ 8 వ కాలనీ కి చెందిన సింగరేణి ఉద్యోగి ఆత్కూరి సతీష్,అతని భార్య అనూష కలిసి ఆతుకూరి సతీష్ కు చెందిన స్విఫ్ట్ కారు (టీ ఎస్ -09 ఈ జి 5454) నంబర్ గల కార్ లో గిన్నా రపు సతీష్ కు వరుసకు సోదరుడైన కిన్నెర చందు కు పాప పుట్టడం తో హైదరాబాద్ కు చూసేందుకు వెళ్లారు. తిరిగి ఆదివారం రాత్రి 11 గంటలకు తిరిగి వస్తున్న క్రమంలో కార్ ను గిన్నారపు సతీష్ నడుపుతుండగా, ముందు సీట్ లో సతీష్ బావ ఆత్కూరి సతీష్ కూర్చోగా,వెనక సీట్ లో గిన్నారపు సతీష్ భార్య కీర్తి, కుమారుడు నవీష్,ఆతుకూరి సతీష్ భార్య అనూష లు కూర్చున్నారు. సోమవారం తెల్ల వారు జామున 3 గంటలకు గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ని రోడ్ వద్దకు చేరుకున్నారు. ఈ సమయం లో క్యాంపు కార్యాలయం రోడ్ నుంచి డివైడర్ వైపు కుక్క అడ్డుగా వచ్చింది. ఈ సమయం లో కార్ నడుపుతున్న సతీష్ ఒక్కసారిగా కార్ ను ఎడమవైపు తిప్పాడు. ఆ సమయం లో ఎలాంటి హెచ్చరికలు, పార్కింగ్ లైట్లు వేయకుండా ఆగి ఉన్న ఎం.హెచ్ 49 ఎటీ 8225 నంబర్ గల ఉప్పు బస్తాల లారీ ని బలంగా డీ కొట్టడంతో, కారు నడుపుతున్న సతీష్ తలకు బలమైన గాయాలయ్యాయి, వెనకాల కూర్చున్న సతీష్ కుమారుడు నవీష్ కు సైతం బలమైన గాయాలయ్యాయి. దీంతో స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్సు లో అందరినీ గోదావరిఖని లోని ధర్మాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గిన్నరపు సతీష్, అతని



కుమారుడు నవీష్ లు మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన ఆతుకూరి సతీష్, అనూష,గిన్నరపు కీర్తిలను మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతిని సోదరుడు అంబేద్కర్ నగర్ కు చెందిన ఉదయ్ పిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై 125(ఎ),106 బి ఎన్ ఎస్. ప్రకారం కేసు నమోదు చేశారు.అనంతరం మృతులకు ప్రభుత్వ ఆసుపత్రి లో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయరాదు. రోడ్లపై ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఎలాంటి వాహనమైన పార్కింగ్ చేయరాదని,పార్కింగ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు అని వన్ టౌన్ సిఐ ఏ. ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.

# ఖని లోని 33వ డివిజన్ లో ఘనంగా బోగి మంటల వేడుకలు..

### - ప్రజలందరికి బోగి పండగ శుభాకాంక్షలు

### - మద్దెల దినేష్

గోదావరిఖని లోని 33వ డివిజన్లో బోగి పండగను పురస్కరించుకుని ఉదయాన్నె డివిజన్ లో యువత బోగిమంటలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు



తమ ఇండ్ల ముందు రంగవల్లులను తీర్చిద్దారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు.. ప్రతికూల ఆలోచనలు వదిలి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలనే సందేశాన్నిచ్చే బోగీ పండుగ ప్రజలందరి జీవితాల్లోకి నూతన కాంతులను తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. మద్దెల దినేష్ ప్రజలఅందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక పండుగ మన సమాజంలో ఆనందమయ స్ఫూర్తిని పెంపొందింపజేయాలని కోరారు.అందరికీ మంచి ఆరోగ్యం, శ్రేయస్సు చేకూరాలని ప్రార్థిస్తున్నాని తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక. భోగిమంటలు, రంగవల్లులు,పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశ్నిస్తే దాడులు చేస్తారా బిఆరెస్



గొల్లపెల్లి జనవరి 13 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రంలో బీఆరెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్ మాట్లాడుతూ కంచర్ల రామకృష్ణారెడ్డి పైల్ల శేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి జిల్లా పార్టీ కార్యాలయం పై దాడి చేసి పార్టీ కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేసి, కెసిఆర్ జగదీశ్వర్ రెడ్డిల చిత్ర పటాలను పగులగొట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు.అలాగే కరీంనగర్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లతో పాటు,పార్టీ మారిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ ను ప్రశ్నించినందుకు సమావేశం నుంచి పోలీసుల తో బయటకు పంపించి అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీ పజా పాలన పేరుతో విధ్వంస పాలన చేస్తున్నదని,హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ ప్రతిపక్షాన్ని అనగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.శ్రీరామ్ సాగర్ లో పుష్కలంగా నీరు ఉన్న సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఎత్తిపోస్తే రైతులకు సాగునీరు అందేదని అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతు భరోసా ఇవ్వలేదని,పూర్తి స్థాయి రుణమాఫీ చేయలేదన్నారు.ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాంపెల్లి హన్మండ్లు, అశోక్ రావు,నవ్వ తిరుపతి,గొలి గంగారెడ్డి, ఏడమల మల్లారెడ్డి, నాయకులు గుడ్ల పెద్దన్న,సిద్దెంకి మల్లా రెడ్డి,కలకోట సత్యం,రత్నం,బోజనపు శ్రీనివాస్ ,కొమల్ల జలంధర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సమస్యను పరిష్కరించాలి

మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి జనవరి 13 (ప్రజా కలం)హాజీపూర్ రెండవ వార్డ్ ప్రభుత్వ పాఠశాల ఉర్దూ మీడియం కాంపౌండ్ వాల్, వాష్ రూమ్ నిర్మాణం



కోసం నిధులు మంజూరు చేయించాలని కొరుట్ల ఏ యం సి డైరెక్టర్ అబ్దుల్ వాసిద్ హాజీపూర్ 2 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ ముస్బిత్,15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎండి నజ్జు సోమవారం నాడు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి కృష్ణారావుకు వినతిపత్రం అందించారు. కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ రెండవ వార్డ్ లో ఉన్న ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో వాష్ రూమ్, కాంపౌండ్ వాల్ లేవని, విద్యార్థులు చాలా రోజుల నుండి ఈ సమస్యలను ఎదుర్కొంటురన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిలు 40, అబ్బాయిలు39 మొత్తం79 మంది విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. పాఠశాల ముగిసిన సమయం తర్వాత కొందరు ఆకతాయిలు గుట్కా ,సిగరెట్ బీర్ లో తాగుతూ క్లాస్ రూమ్ లను పాడు చేస్తున్నారని తెలిపారు. గుట్కా తింటూ గోడల పైన ఉమ్ముతున్నారని వెల్లడించారు.బీర్లు తాగుతూ క్లాసు రూమ్ లోనే బాటిల్ లో వదిలేయడం జరిగుతుందన్నారు. వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని వారు కృష్ణారావుకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు

# సతీష్ మరణం పట్ల ఏఐటియుసి సంతాపం..

గోదావరిఖని, జనవరి 13: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో విధులు నిర్వహిస్తున్న గిన్నారపు సతీష్ మరియు ఆయన కుమారుడు సోమవారం తెల్లవారుజామున గోదావరిఖని లో



జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందడం పట్ల ఏఐటియుసి సంతాపం వ్యక్తం చేస్తుందని, అదేవిధంగా ఈ రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడ్డ సతీష్ కుటుంబ సభ్యులు కోలుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గొడిశల నరేశ్, నాయకులు చెప్యాల భాస్కర్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, కీర్తి శేఖర్ లు పేర్కొన్నారు. సతీష్ మరణం వార్త విని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ లో సతీష్ మరియు అతని కుమారుడు పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. సతీష్ మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# శ్రీవేంకటేశ్వరాలయంలో శ్రీగోదాదేవి కళ్యాణమహోత్సవం..

గోదావరిఖని, జనవరి 13: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని బస్టాండ్ సమీపంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీగోదాదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. బస్సు డిపో ఆవరణలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీగోదాదేవి రంగనాయకస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ 1 జి.యం. డి. లలిత్ కుమార్-అనిత లు ముఖ్య అతిథులుగా హాజరై పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా గోదారంగనాథస్వామి కళ్యాణ మహోత్సవాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబటి సంతోష్ రావు, పల్లెర్ల కృష్ణప్రసాద్, ఒజ్జ కొమురయ్య, అచ్చ వేణు, సందిటి నరేందర్ రెడ్డి తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మమకారానికి మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ఒక ప్రతీక

### -నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు

పెద్దపల్లి,జనవరి 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గం తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట



విజయరమణా రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.మన సంస్కృతి సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు,సొంత గ్రామాల మీద మమకారానికి మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ఒక ప్రతీక అని విజయరమణా రావు అన్నారు.భోగి మంటలు,రంగ వల్లులు,హరిదాసుల కీర్తనలు,గంగిరెద్దుల ఆటలు,గాలి పటాల సందళ్ళు,పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో ఎనలేని సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని,ఇంకా సంక్రాంతి..కనుమ పండుగలను నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే విజయరమణారావు అభిలషించారు.

# బడంగ్పేట్ కార్పొరేషన్ నూతన అధ్యక్షులకు అభినందనల వెల్లువ

**కార్పొరేషన్ లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి**
**5 సంవత్సరాల పార్టీ అధ్యక్ష బాధ్యతలు సంతృప్తినిచ్చాయి :చెరుకుపల్లి వెంకటరెడ్డి**



మహేశ్వరం, జనవరి 12, (ప్రజా కలం)

భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో భాగంగా బడంగ్పేట్ కార్పొరేషన్ 1 బడంగ్పేట్ కార్పొరేషన్, 2 కమిటీలకు అధ్యక్షులుగా రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి లను అధ్యక్షులుగా నియమిస్తూ, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జోరాల ప్రభాకర్ , జి శివారెడ్డి లను నియమిస్తూ జిల్లా పార్టీ ప్రకటన జారీ చేసింది. ఈరోజు నాదర్గుల్ పార్టీ కార్యాలయంలో ఇద్దరు అధ్యక్షులను ,జిల్లా కౌన్సిల్ సభ్యులను పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగాలని అందుకు తగిన కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి గత ఐదు సంవత్సరాలుగా పార్టీ అప్పగించిన అధ్యక్ష బాధ్యతలను నిర్వర్తించడంలో ఎంతో సంతృప్తినిచ్చింది అన్నారు. కార్పొరేషన్ ఎన్నికలలో 10 స్థానాలలో విజయం, అలాగే సహకార బ్యాంక్ ఎన్నికలలో బాలాపూర్, నాదర్గుల్ బ్యాంకులో ఎక్కువ డైరెక్టర్లు విజయం సాధించడం, పట్టబద్రుల శాసనమండలి ఎన్నికలలో కార్పొరేషన్ లో ఎక్కువ ఓట్లు రావడం, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థి విజయంలో కీలక భూమిక, అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీకి సమానంగా ఓట్ల శాతం, పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థికి తిరుగులేని మెజార్టీ సాధించడంలో కార్పొరేషన్ ప్రజలు ఓటర్లు పార్టీ కార్యకర్తలు నాయకులు పూర్తిగా సహకరించారని అన్నారు. ప్రజల కార్యకర్తల నాయకుల ఆకాంక్షల మేరకు ఇద్దరు అధ్యక్షులు నడుచుకుంటారని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి గారు కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగు రామిరెడ్డి గారు రామిడి శూర కర్ణ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, బంగారు ప్రభాకర్, గౌర శ్రీనివాస్, ఈ రెంకి వేణు గౌడ్, జక్కిడి మధుసూదన్ రెడ్డి, పెత్తుల పుల్లారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట ప్రతాప్ రెడ్డి, చేకూరి రాము, శివరాం రెడ్డి, ఆర్ శ్రీధర్, రవితేజ మహిళా నాయకురాలు నివేదిత ,మీనాక్షి ,బాలమని, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బిక్షపతి చారి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి

**తులసి ముఖేష్ లకు శుభాకాంక్షలు తెలిపిన మీర్పేట్ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు, ఇంద్రావత్ రవి నాయక్**

మహేశ్వరం, జనవరి 13,(ప్రజా కలం)



మహేశ్వరం నియోజకవర్గంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జిల్లల్ గూడ మీర్పేట్, బడంగ్పేట్ కార్పొరేషన్ లో నూతనంగా బిజెపి పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తులసి ముఖేష్, పసునూరి బిక్షపతి చారి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి లను సాదరంగా ఆహ్వానించి వారికి పూలమాలలతో శాలువతో సత్కరించి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన మీర్పేట్ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు, ఇంద్రావత్ రవి నాయక్, రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ మహిళ మోర్చా స్పోక్ పర్సన్ కె. లతాశ్రీ మరియు బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు, రవీందర్ గౌడ్, నాగభూషణం, బొల్ల రామకృష్ణ ముదిరాజ్ , సీనియర్ బిజెపి పార్టీ నాయకులు యూత్ లీడర్స్ గార్లు పాల్గొన్నారు.

# ఫార్మసిటిలో ప్లాట్లు అమ్ముకోవద్దు

**మీర్ ఖాన్ పేట గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి**

మహేశ్వరం, జనవరి 13, (ప్రజా కలం)

ఫార్మసిటిలో ప్లాట్లు అమ్ముకోవద్దని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట గ్రామంలో అమెజాన్ సమస్త వారి సహాయంతో నిర్మించిన డ్వాక్రా భవన్, గ్రంథాలయం,అంగన్వాడి స్కూల్, మంచినీటి ప్లాంట్, ఓపెన్ జిమ్ పార్క్ వంటివి నేడు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి

మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో అమెజాన్ సంస్థ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది వారికి ధన్యవాదాలు తెలిపారు. మీర్ ఖాన్ పేట ప్రజలకు విజ్ఞప్తి దయచేసి ఎవరు కూడా ఫార్మాసిటీలో ప్లాట్లు అమ్ముకోవద్దని రాబోయే భవిష్యత్తు ఉంటుందని మరిన్ని కంపెనీలు రాబోతున్నాయి కాబట్టి దయచేసి ఎవరూ కూడా ప్లాట్లు అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ సంస్థ ప్రతినిధులు, కందుకూరు మండలం నాయకులు మీర్ ఖాన్ పేట ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన సీఐటీయూ బాలాపూర్ మండల కన్వీనర్ శేఖర్ యాదవ్



మహేశ్వరం, జనవరి 13, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సాయి బాలాజీ హెూమ్స్ రోడ్ నెంబర్1 సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాలాపూర్ మండల కన్వీనర్ శేఖర్ యాదవ్ సిఐటియు సీఐటీయూ సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. వాటర్ బాటిల్ టిఫిన్ బాక్స్ నోట్బుక్ లు లకు విద్యార్థులకు గిఫ్టుగా కాలనీ వాసులకు ఇవ్వడం జరిగింది. ప్రజల చైతన్యం కొరకు ఐక్యత పెంపొందించుటకు ముగ్గుల పోటీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్, సంతు, జ్ఞానేశ్వర్, మౌనిక,లక్ష్మి, అవనిజ స్మైల్,చైతన్య, అశ్విని,సంపూర్ణ,అర్చన తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా

- మీర్ పెట్ 1 వ (మీర్ పెట్)పసునూరి బిక్షపతి చారి
- మీర్ పెట్ 2వ (జిల్లెల్గుడ.)తులసి ముకేష్ ముదిరాజ్

మహేశ్వరం, జనవరి 13, (ప్రజా కలం)



బిజెపి పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కి చేవెళ్లే ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి నా రాజకీయ గురువు తల్లోజు ఆచారి కి రంగారెడ్డి జిల్లా రథసారథి గౌరవ బొక్క నరసింహారెడ్డి కి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్ మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కార్పొరేటర్లకు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి నాయకులకు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు సీనియర్ నాయకులు అందర్నీ ఆశీస్సులతో వారి సలహాలతో ముందుకెళుతూ భారతీయ జనతా పార్టీని రాబోయే రోజులలో మీర్పేట్ లో అధికార దిశగా తీసుకెళ్తారని అందరికీ తెలియజేస్తూ సహకరించిన వారందరికీ పేరుపేరునా శిరస్సు వంచి నమస్కరిస్తూ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



మీర్ పెట్ ,జిల్లెల్గుడ బీజేపీ అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్



మీర్ పెట్ బీజేపీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి

# పుట్టినరోజు సందర్భంగా మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**మహేశ్వరం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వల్లాపు సుభాన్ యాదవ్**



అన్నదాన కార్యక్రమం నిర్వహించడం శుభాన్ యాదవ్

మహేశ్వరం, జనవరి 13, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వల్లాపు సుభాన్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నాదర్ గుల్ మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలోని 150 మందికి అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేడు మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలోని 150 మందికి విశేష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అభాగ్యుల ఆకలిని తీర్చిన వారి కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలకు సుభాన్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మీకు,మీ కుటుంబసభ్యులకు మాతృదేవోభవ అనాధలకు శ్రీ శ్రీ శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానాలకన్న అన్నదానం మిన్న ఫ్రెండ్స్ ప్రస్తుతమం మన మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో మతిస్థిమితం కోల్పోయిన 150 మంది అభాగ్యులున్నారు. మీ పుట్టినరోజులు, పెళ్లి రోజులు, మరేదైనా మీ ఇంట్లో శుభాకార్యములుంటే మన మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో జరుపుకోండి. వీరికి మీరు ఒక్కపూట అన్నదానం చేసి వీరి ఆకలిని తీర్చండి అని వల్లాపు సుభాన్ యాదవ్ కోరారు.

# సబితమ్మకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

మహేశ్వరం, జనవరి 13, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి సోమవారం నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో పలువురు నేతలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పలువురు నేతలతో కలిసి శాలువలతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సబితమ్మ సేవలు అభినందనీయమని,నేటి తరం రాజకీయ నాయకులకు దిశానిర్దేశకులని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మూడ అశోక్,సిద్దిగారి దాసు, రాయి కంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మీ నరసింహారెడ్డి



## నిజాంపేట్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో

# మౌలిక వసతులను కల్పిస్తాం

### :ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

సోమవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సముదాయాల లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నెలకొని ఉన్న సమస్యలను ఆయనకు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అధికారులతో సమావేశాలు నిర్వహించి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులు ఇళ్లలోకి చేరుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటికే బహదూర్ పల్లి, డి.పోచంపల్లి, దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోని లబ్ధిదారులకు అన్ని వసతులతోపాటు బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోదాదేవి అమ్మవారి వారి కల్యాణోత్సవంలో పాల్గొన నగేష్ ముదిరాజ్

హైదరాబాద్,జనవరి13,(ప్రజా కలం ప్రతినిధి)



రాంనగర్ రామాలయంలో సోమవారం జరిగిన శ్రీ గోదాదేవి అమ్మవారి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నగేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణని తిలకించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మరియు ఈఓ,భక్తులకు అన్నప్రసాదంలు అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ గోదారంగనాదుల తిరు కళ్యాణ మహోత్సవం



మల్కాజిగిరి,జనవరి13,(ప్రజా కలం ప్రతినిధి) మల్కాజిగిరి ఆనంద్ భాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసంలోని చివరి రోజు భోగి పండుగ రోజు 102 జంటలతో సోమవారం శ్రీ గోదా రంగనాదుల తిరు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబాయ్ వెంకటరమణ చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణ చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ్ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### -యోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి,జనవరి13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)




సంక్రాంతి పర్వదిన సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయన నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పర్వదినం పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ,సిరులు కురిపించే సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరూ వైభవంగా జరుపుకోవాలని ఆశించారు.భిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా భారతదేశంలో జరుపుకునే అతిపెద్ద పండుగలలో ముఖ్యమైన పండుగ మకర సంక్రాంతి పండుగ అని,ఋతువులు మారే క్రమాన్ని తెలిపే అత్యంత ముఖ్యమైన పర్వదినం మకర సంక్రాంతి పండుగ అని ఆయన తెలిపారు.సంక్రాంతి పండుగ ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని,రైతులకు సకాలంలో తమ పంట చేతికి రావాలని కోరుకున్నట్లు ఆయన వివరించారు.తెలంగాణలో సంక్రాంతి పండుగ అంటే ఒక ప్రత్యేకమైన సంస్కృతి సాంప్రదాయం కలిగినదని ఆయన తెలిపారు.

## మెట్ పల్లి లో సంక్రాంతి సంబరాలు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 13 ( ప్రజా కలం) పట్టణంలోని బస్టాండ్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా మెట్పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ ఫ్లెక్సీ పెట్టి రంగురంగుల ముగ్గులతో శుభాకాంక్షలు తెలిపారు.



# వేల గొంతులు-లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -మాదిగ-మాదిగ ఉపకులాలకు సబ్బండ వర్గాల మద్దతుకే జేఏసీ ఏర్పాటు

### -మర్కుక్ మండల కన్వీనర్,కో-కన్వినర్ లు మొండి బిక్షపతి కర్రోళ్ల నర్సింలు

గజ్వేల్ నియోజకవర్గం: 13 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి )



హైదరాబాద్ పట్టణంలో ఫిబ్రవరి 7 తారీఖున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ దండోరా జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మాదిగ మాదిగ ఉపకులాల పైన ఉందని మర్కుక్ మండల మాదిగ జేఏసీ కన్వీనర్ మొండి బిక్షపతి కో కన్వీనర్ కర్రోల్ల నర్సింలు లు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో మాదిగ జేఏసీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ చివరి ఘట్టంలో ఉన్నందున సబ్బండ వర్గాల మద్దతును ఏకం చేయడానికి ఈ కమిటీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పనిచేస్తుందన్నారు. ఈ సభను విజయవంతం చేయడానికి జే ఏ సి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కమిటీలను నిర్మాణం చేస్తామన్నారు. ఫిబ్రవరి 7న జరిగే ఈ కార్యక్రమ విజయవంతం లక్ష్యంగానే పనిచేయడం జరుగుతుందన్నారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో పనిచేసిన నేతలు వయసుకు అతీతంగా అందరిని కలుపుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ఇంటికి ఒక దప్పు ఊరికి ఒక బస్సు తో బయలుదేరాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల జేఏసీ అధ్యక్షులు మానపాక యాదగిరి,అధికార ప్రతినిధి జంగనీ బాలకృష్ణ, జగదేవ్పూర్ మండల జేఏసీ ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, జేఏసీ నాయకులు తుప్ప నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముంజంపల్లి గ్రామం లో శ్రీ గోదాదేవి-రంగనాథ స్వామి కళ్యాణం

ఎండపల్లి, జనవరి 13 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామం లో భోగి పండుగ పర్వదినాన్ని పురస్క రించుకుని సోమవారం రోజున ఎండపల్లి మండలం లోని కొన్ని గ్రామాల్లో గోదాదేవి కళ్యాణ



మహోత్సవ కార్యక్రమాల్ని కన్నుల పండుగగా నిర్వహించారు ఎండపల్లి మండలం లోని ముంజంపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని అంగ రంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తదితర పార్టీల నేతలు భక్తులు ప్రజలు వారి కుటుంబ సభ్యులు బంధు మిత్రులుల తో కలిసి గోదాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## న్యాయవాదుల డైరీలు ఆవిష్కరణ

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 13 (ప్రజా కలం)న్యాయవాదుల డైరీ ని సోమవారం నాడు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల




లింబాద్రి మెట్ పల్లి కోర్టు ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు సంబంధించిన 2025 సంవత్సరపు డైరీలను ఆవిష్కరించినట్లు పుప్పాల లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్, న్యాయవాదులు వెంకట నరసయ్య, వజ్జల శ్రీనివాస్, సుదర్శన్, దయాకర్ వర్మ, గంగారాజం, ఆనంద్ గౌడ్ ,వెంకటేశ్వర్లు, నర్సాగౌడ్, రాజేష్ శెట్టి, రాజేశ్వర్ గౌడ్, రఘు, వంశీ,వేణు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు




ఎండపల్లి, ధర్మపురి జనవరి 13 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో తేదీ 12.01.2025 రోజున రాయపట్నం గ్రామస్తుడైనా కొసరి సత్తయ్య మరియు అదే గ్రామానికి చెందిన లెక్కల శ్రీనివాస్ అను వారి మధ్య రాయపట్నం గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మద్యం తాగుతు న్నప్పుడు ఇద్దరి మధ్య గొడవ కాగా అది మనసులో పెట్టుకొని లెక్కల శ్రీనివాస్ తన ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్న రెండు కత్తులను తీసుకొని కోసరి సత్తయ్య ఇంటికి వెళ్లి అతనిని కత్తితో దాడి చేయగా అది చూసి కోసరి సత్తయ్య కుమారుడైన కోసరి రాకేష్ అడ్డుపడగా రాకేష్ ని కూడా కత్తుల తో దాడి చేశాడు. ఇద్దరికీ శరీర భాగాలపై రక్తపు గాయాలు అయినవి. గాయపడిన తండ్రి కొడుకులు ఇద్దరిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచన ప్రకారం కరీంనగర్ ఆసుపత్రికి తరలించడం అయినది. కొసరి రాకేష్ భార్య అయిన దివ్య ఇట్టి విషయం పై ధరఖాస్తు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఇవ్వగా నిందితుడు లెక్కల శ్రీనివాస్ మీద హత్య యత్నం మీద కేసు నమోదు చేయటం జరిగింది. తేదీ 13.01.2025 సోమవారం రోజున దర్యాప్తులో భాగంగా నిందితుడు అయిన లెక్కల శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకొని దాడి లో ఉపయోగించిన రెండు కత్తులను స్వాదినం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచగా గౌరవ న్యాయస్థానం నిందితుడికి రిమాండ్ విధించడం జరిగిందని ధర్మపురి ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపారు.

## ఘనంగా గోదాదేవి రంగ నాయకుల కళ్యాణం..

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 13 (ప్రజా కలం) పట్టణంలోని ఎస్సారెస్పీ కోదండా రామలయంలో సోమవారం శ్రీ గోదాదేవి-రంగనాయకుల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా బీఆర్ఏస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు పాల్గొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొని తలంబ్రాలను తీసుకొచ్చారు... అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు చేసి కళ్యాణంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు, నాయకులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...













Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com